RNI NO:TELTEL/2022/81794

# వాస్తవ తెలంగాణ

తెలుగు దినపత్రిక...


VASTHAVA TELANGANA NEWS PAPER




ఆంధ్రప్రదేశ్ - తెలంగాణ సంపుటి : 11 సంచిక : 383 పేజీలు : 4 వెల: రూ : 2 గురువారం , 13- జూన్ 2024

# ఈరోజు నుంచి చంద్రబాబు బాధ్యతలు స్వీకరణ..

## మెగా డీఎస్సీపై తొలి సంతకం



అమరావతి,వాస్తవ తెలంగాణ న్యూస్ : ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేసిన చంద్రబాబు నాయుడు ఈరోజు నుంచే బాధ్యతలు చేపట్టనున్నారు. విజయవాడ సెక్రటేరియట్‌లోని మొదటి బ్లాక్ ఛాంబర్‌లో సాయంత్రం 4.41 గంటలకు బాధ్యతలు స్వీకరించనున్నారు. ఈ సందర్భంగా ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు మెగా డీఎస్సీ పై తొలి సంతకం చేయనున్నారు. రెండో సంతకం ల్యాండ్ అండ్ టైటిలింగ్ యాక్ట్ రద్దుపై, మూడో సంతకం పెన్షన్లు రూ. 4 వేలకు పెంచుతూ తీసుకున్న నిర్ణయంపై ఆయన ముఖ్యమంత్రి హోదాలో సంతకం చేయనున్నారు. రాష్ట్ర విభజన అనంతరం రెండో సారి ముఖ్యమంత్రిగా చంద్రబాబు ఇవాళ విజయవాడలోని కేసరపల్లిలో ఏర్పాటుచేసిన వేదిక పై ప్రమాణ స్వీకారం చేశారు. గవర్నర్ అబ్దుల్ నజీర్ చంద్రబాబుతో పాటు పవన్‌కల్యాణ్, మరో 23 మంది కూటమి సభ్యులతో మంత్రులుగా ప్రమాణ స్వీకారం చేయించారు. ఈ కార్యక్రమానికి ప్రధాని నరేంద్ర మోదీ, కేంద్ర మంత్రులు అమిత్‌షా, నితిన్ గడ్కరీ, జేపీ నడ్డా, చిరాగ్ పాశ్వాన్, మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడు, సుప్రీంకోర్టు మాజీ చీఫ్ జస్టిస్ ఎన్‌వీ రమణ, ప్రముఖ నటులు చిరంజీవి, రజినీకాంత్, మహారాష్ట్ర ముఖ్యమంత్రి ఏక్‌నాథ్ షిండే, తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ టెట్ ఫలితాలు విడుదల..

## ఉచితంగా డీ ఎస్ సీ 2024కి దరఖాస్తుల స్వీకరణ




హైదరాబాద్, జూన్ 12: తెలంగాణ టీచర్ ఎలిజిబిలిటీ టెస్ట్ (టెట్ 2024) ఫలితాలు బుధవారం (జూన్ 12న) విడుదలయ్యాయి. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేతుల మీదగా బుధవారం మధ్యాహ్నం టెట్-2024 ఫలితాలను విడుదల చేశారు. పరీక్షకు హాజరైన అభ్యర్థులు అధికారిక వెబ్‌సైట్‌లో ఫలితాలు చెక్ చేసుకోవచ్చు. తెలంగాణ టెట్-2024కు 2,86,381 మంది అభ్యర్థులు దరఖాస్తు చేసుకోగా.. వారిలో పేపర్-1పరీక్షకు 85,996 అభ్యర్థులు హాజరయ్యారు. పేపర్ 1 పరీక్షకు 57,725 అభ్యర్థులు అర్హత సాధించారు. ఇక పేపర్-2 పరీక్షకు 1,50,491 అభ్యర్థులు హాజ-రుకాగా.. వారిలో 51,443 అభ్యర్థులు అర్హత సాధించారు. పేపర్-1లో ఉత్తీర్ణత శాతం 67.13%గా నమోదుకాగా.. పేపర్-2లో అర్హత సాధించిన వారు 34.18% మాత్రమే ఉన్నారు. తెలంగాణ టెట్ 2024 ఫలితాలు ఎలా చెక్ చేసుకోవాలంటే. టెట్ అధికారిక వెబ్‌సైట్‌ని సందర్శించాలి హెూమ్ పేజీలో %ఱ+ ుజు% 2024 ఫలితాల లింక్‌పై క్లిక్ చేయాలి అనంతరం అభ్యర్థుల లాగిన్ వివరాల నమోదుకు కొత్త లింక్ ఓపెన్ అవుతుంది తర్వాత సబ్‌మిట్‌పై క్లిక్ చేయాలి. వెంటనే స్క్రీన్‌పై రిజల్ట్స్ కనిపిసా-్తయి భవిష్యత్తు అవసరాల కోసం రిజల్ట్స్ డౌన్‌లోడ్ చేసుకుని హార్డ్ కాపీని భద్రపరచుకోవాలి తెలంగాణ టెట్ 2024 ఫలితాల కోసం ఇక్కడ క్లిక్ చేయండి.

# పాతబస్తీలో భారీ అగ్నిప్రమాదం.. రూ. 50 లక్షల విలువైన చెప్పులు దగ్ధం

హైదరాబాద్ : పాతబస్తీ పురానీ హవేలీలోని ఎస్కే ఫుట్‌వేర్ షాపులో బుధవారం సాయంత్రం భారీ అగ్నిప్రమాదం సంభవించింది. విద్యుత్ షాక్ కారణంగా జరిగిన ఈ ప్రమాదంలో సుమారు రూ. 50 లక్షల ఆస్తి నష్టం జరిగింది. చెప్పులు, ముడి సరుకు పూర్తిగా కాలి బూడిదైంది. ఘటనాస్థలానికి చేరుకున్న పోలీసులు, అగ్నిమాపక సిబ్బంది కలిసి మంటలను అదుపు చేశారు. చెప్పుల దుకాణం కావడంతో మంటలు క్షణాల్లో వ్యాపించాయి. దట్టమైన పొగలు కమ్ముకున్నాయి. దీంతో స్థానికులు తీవ్ర భయాందోళనకు గురయ్యారు.



# 13న గ్రూప్-1 ప్రిలిమినరీ ప్రాథమిక కీ విడుదల..




హైదరాబాద్ : ఈ నెల 9వ తేదీన గ్రూప్-1 ప్రిలిమ్స్ పరీక్షను నిర్వహించిన సంగతి తెలిసిందే. ఈ ప్రిలిమ్స్ పరీక్షకు సంబంధించిన ప్రాథమిక కీని టీజీపీఎస్సీ వెబ్‌సైట్‌లో 13వ తేదీ నుంచి 17వ తేదీ వరకు అందుబాటులో ఉంచనున్నట్లు పేర్కొన్నారు. ఈ ప్రాథమిక కీతో పాటు మాస్టర్ క్వశ్చన్ పేపర్ కూడా అందుబాటులో ఉ ంటుందన్నారు. అభ్యర్థులు తమ లాగిన్ ద్వారా లాగిన్ అయి.. కీని సరిచూసుకోవాలని సూచించారు. ప్రాథమిక కీపై అభ్యంతరాలను 13వ తేదీ నుంచి 17వ తేదీ సాయంత్రం 5 గంటల లోపు కమిషన్ దృష్టికి తీసుకెళ్లొచ్చు. ఈమెయిల్ ద్వారా వచ్చే అభ్యంతరాలను మా-త్రమే పరిగణనలోకి తీసుకుంటామని టీజీపీఎస్సీ అధికారులు స్పష్టం చేశారు.

# విస్తరిస్తున్న నైరుతి రుతుపవనాలు..



## మూడు రోజులు ఉరుములు మెరుపులతో కూడిన వర్షాలు

నైరుతి రుతుపవనాలు రాష్ట్రవ్యాప్తంగా విస్తరిస్తున్నాయి. దీని ప్రభావంతో రాష్ట్రంలో మరో మూడు రోజుల పాటు వర్షాలు కురిసే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం తెలిపింది. వచ్చే మూడు రోజుల పాటు ఈదురుగాలులు, ఉరుములు మెరుపులతో కూడిన మోస్తరు నుంచి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వెల్లడించింది. కుమ్రం భీం ఆసిఫాబాద్, మంచిర్యాల, జగిత్యాల, రాజన్న సిరిసిల్ల, కరీంనగర్, పెద్దపల్లి, భూపాలపల్లి, వరంగల్, హనుమకొండ, సిద్దిపేట, సంగారెడ్డి, మెదక్, మహబూబ్‌నగర్, నాగర్‌కర్నూల్, వనపర్తి, నారాయణపేట, జోగులలాంబ గద్వాల జిల్లాల్లో గురువారం భారీ వర్షం కురిసే అవకాశం ఉందని వాతావరణ కేంద్రం వెల్లడించింది. కరీంనగర్, పెద్దపల్లి, జయశంకర్ భూపాలపల్లి, ములుగు, నల్లగొండ, సూర్యాపేట, మహబూబాబాద్, వరంగల్, హనుమకొండ, జనగామ, సిద్దిపేట, యాదాద్రి-భువనగిరి, రంగారెడ్డి, హైదరాబాద్, మేడ్చల్, వికారాబాద్, సంగారెడ్డి, మెదక్ జిల్లాల్లో శుక్రవారం ఓ మోస్తారు నుంచి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని పేర్కొంది. ఆయా ప్రాంతాల్లో మూడు రోజుల పాటు ఎల్లో అలర్ట్‌ను ప్రకటించింది.

# అదానీ, అంబానీలకు మేలు చేసేందుకే మోదీని పరమాత్మ పంపారు : రాహుల్ గాంధీ



వాస్తవ తెలంగాణ న్యూస్ : లోక్‌సభ ఎన్నికల్లో తనను గెలిపించిన వయనాడ్ ప్రజలకు ధన్యవాదాలు తెలియచేస్తున్నానని కాంగ్రెస్ ఎంపీ రాహుల్ గాంధీ పేర్కొన్నారు. వయనాడ్‌లో బుధవారం జరిగిన బహిరంగసభను ఉద్దేశించి ఆయన ప్రసంగించారు. వయనాడ్‌లేక రాయ్‌బరేలి ఎంపీగా ఉండాలా అనే డైలమాలో తానున్నానని చెప్పారు. రెండు నియోజకవర్గాల ప్రజలు హర్షించే నిర్ణయం తీసుకుంటానని అన్నారు. దురదృష్టవశాత్తూ ప్రధాని మోదీ మాదిరిగా తనను భగవంతుడు నడిపించడం లేదని, తాను మామూలు మనిషినని పేర్కొన్నారు. తనను పరమాత్మే ఈ లోకానికి పంపారని ప్రధాని మోదీ చెప్పారని రాహుల్ గుర్తుచేశారు. కానీ మోదీ పరమాత్మ అన్ని నిర్ణయాలను అదానీ, అంబానీలకు అనుకూలంగా తీసుకుంటారని ఎద్దేవా చేశారు. ముంబై ఎయిర్‌పోర్ట్, లక్నో ఎయిర్‌పోర్ట్, పవర్ ప్లాంట్‌లను అదానీకి కట్టబెట్టాలని ఆ పరమాత్మ మోదీని కోరారని చెప్పారు. తనకు దేశంలోని పేదలందరూ, వయనాడ్ ప్రజలే దేవుళ్లని రాహుల్ పేర్కొన్నారు.

# రోడ్డు నిర్మాణ పనుల్లో నాణ్యత ప్రమాణాలు పాటించాలి : కార్పొరేటర్ కక్కిరేణి చేతన హరీష్




హబ్సిగూడ, జూన్ 12( వాస్తవ తెలంగాణ ):రోడ్డు నిర్మాణ పనుల్లో నాణ్యత ప్రమాణాలు పాటించాలని హబ్సిగూడ కార్పొరేటర్ కక్కిరేణి చేతన హరీష్ అధికారులకు, కాంట్రాక్టర్ కు సూచించారు. బుధవారం డివిజన్ లోని కామాక్షిపురం స్ట్రీట్ నెంబర్ 2 లో సుమారు రూ.34 లక్షలతో నిధులతో వ్యయంతో నిర్మిస్తున్న రోడ్డు పనులను కార్పొరేటర్ పర్యవేక్షించారు.ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ రోడ్డు పనులలో నాణ్యత ప్రమాణాలు పాటించాలని త్వరగా పనులు పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. రోడ్డు వేసిన అనంతరం క్యూరింగ్ సక్రమంగా జరిగేలా దగ్గరుండి అధికారులు పర్యవేక్షించాలని సూచించారు.గతంలో కామాక్షిరంలో డ్రైనేజీ సమస్య తీవ్రంగా ఉండేదని దానికి అనుగుణంగా డ్రైనేజీ పైపులు పెద్దది వేయడం జరిగిందని తెలిపారు. అనంతరం సిసి రోడ్డు వేయడం జరుతుందని వివరించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఏ.ఈ. సాయికిరణ్, స్థానికులు రవి ,కల్మకల లింగం, శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు పంపిణీ చేసిన ఎమ్మెల్యే ఉప్పల్ బండారి లక్ష్మారెడ్డి




కాప్రా, జూన్ 12( వాస్తవ తెలంగాణ): తెలంగాణ ప్రభుత్వం ప్రతి యేడు నిర్వహించే బడి బాట కార్యక్రమంలో భాగంగా మీర్పేట్ హెచ్ బీ కాలనీ డివిజన్ తిరుమల నగర్ ప్రభుత్వ పాఠశాలలో పిల్లలందరికీ బుధవారం పాఠ్యపుస్తకాలను ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి, కార్పొరేటర్ జెరిపోతుల ప్రభుదాస్, మాజీ కార్పొరేటర్ గుండారపు శ్రీనివాస్ రెడ్డి లతో కలిసి పాఠ్యపుస్తకాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థులకు నాణ్యమైన విద్య అందేలా ఉపాధ్యాయులు తమ వంతు కృషి చేయాలని సూచించారు. పాఠశాలలో మౌలిక వసతుల కల్పనకు తన వంతు సహాయ సహకారాలు అందిస్తానని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్, ఉపాధ్యాయులు, స్థానిక నాయకులు మల్లేష్ గౌడ్, నరసింహ, శేఖర్ గౌడ్, నిసార్ అహ్మద్ గోరి తదితరులు పాల్గొన్నారు.

# భూగర్భ డ్రైనేజీ సమస్యకు శాశ్వత పరిష్కారం: కార్పొరేటర్ రజిత పరమేశ్వర్ రెడ్డి




**-సిల్ట్ గ్రాబెర్ తో ట్రంక్ లైన్ క్లినింగ్ పనులు ప్రారంభం**
**-పనులను పరిశీలించిన కార్పొరేటర్ మందుముల రజితపరమేశ్వర్ రెడ్డి**

ఉప్పల్, జూన్ 12 (వాస్తవ తెలంగాణ ): ఉప్పల్ డివిజన్ లోని కాలనీలలో డ్రైనేజీ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్నట్టుగా కార్పొరేటర్ మందుముల రజితపరమేశ్వర్ రెడ్డి పేర్కొన్నారు. డివిజన్ లోని న్యూ శాంతి నగర్ హనుమాన్ టెంపుల్ నుండి ట్రంక్ లైన్ ను సిల్ట్ గ్రాబెర్ యంత్రం ద్వారా క్లీనింగ్ పనులు బుధవారం ప్రారంభమయ్యాయి. ఈ పనులను కార్పొరేటర్ మందుముల రజితపరమేశ్వర్ రెడ్డి పరిశీలించారు. ట్రంక్ లైన్ లలో తలెత్తిన ఇబ్బందులతో డివిజన్ లోని పలు కాలనీలలో భూగర్భ డ్రైనేజీ సమస్య ఏర్పడిందన్నారు. సిల్ట్ గ్రాబెర్ తో ట్రంక్ లైన్లను క్లియర్ చేయడంతో శాంతి నగర్, న్యూ శాంతి నగర్, సాయి బాబా కాలనీ, సత్యనగర్, తదితర కాలనీలలో డ్రైనేజీ సమస్య పరిష్కారం అవుతుందన్నారు. కార్యక్రమంలో ఎస్ -సి సెల్ అధ్యక్షులు లింగంపల్లి రామకృష్ణ, డివిజన్ జెనరల్ సక్రెటరీ తుమ్మల దేవి రెడ్డి, న్యూ విజయ్ పూరి



కాలనీ , సాయిబాబా కాలనీ, న్యూ శాంతినగర్ కాలనీ వాసులు నాగిరెడ్డి, వెంకటేష్ సెట్, వర్కల మధన్ గౌడ్, నర్సింహ రెడ్డి, రత్నం, వెంకట్ రెడ్డి, శ్రీనివాస్, అలుగుల అనీల్ కుమార్, సురేష్ యాదవ్, సుబ్బా రెడ్డి, తుమ్మల రాజేందర్ రెడ్డి,అంజిరెడ్డి, సుమన్ శర్మ తదితరులు పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రి సహాయనిధి పేదలకు వరం: పరమేశ్వర్ రెడ్డి




ఉప్పల్, జూన్ 12 ( వాస్తవ తెలంగాణ ): ఉప్పల్ నియోజకవర్గ పరిధిలోని మల్లాపూర్ డివిజన్ అన్నపూర్ణ కాలనీ సంబంధించిన ఈ.రజిత అనారోగ్య సమస్యతో నిమ్స్ ఆసుపత్రిలో చికిత్స చేపించాలని కాంగ్రెస్ పార్టీ మల్లాపూర్ డివిజన్ అధ్యక్షులు కొప్పర సాయి కిరణ్ గౌడ్ తెలియజేయడంతో అత్యవసర చికిత్స నిమిత్తం సీఎం సహాయ నిధి పథకం కింద ఎల్ ఓ సి ద్వారా రూ.1,30,000 లు మంజూరు చేయించి, బుధవారం ఎల్ఓసి పత్రాన్ని వారి కుటుంబ సభ్యులకు ఉప్పల్ నియోజకవర్గం ఇంచార్జి పరమేశ్వర్ రెడ్డి ఉప్పల్ లోని తన నివాసంలో అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి సహాయ నిధి పేదలకు వరం లాంటిదని పేర్కొన్నారు. అత్యవసర చికిత్సల కోసం దరఖాస్తు చేసుకున్న నిరుపేదలకు ముఖ్యమంత్రి సహాయ నిధి అండగా నిలుస్తోందన్నారు. తన వద్దకు సహాయం కోసం వచ్చే వారికి వెంటనే మంజూరు చేస్తున్నట్లుపేర్కొన్నారు. ఈ కార్యక్రమం లో సీనియర్ కాంగ్రెస్ నాయకులు మనోహర్ ,సోయికుర బాలరాజ్ గౌడ్ ,ఉపేందర్ రెడ్డి ,సురేష్ తదితరులు పాల్గొన్నారు

# వీరారెడ్డి నగర్ లో పర్యటించిన కార్పొరేటర్ శాంతి సాయి జన్ శేఖర్




నాచారం, జూన్ 12( వాస్తవ తెలంగాణ ): వీరారెడ్డి నగర్ కాలనీలో స్థానిక వెల్ఫేర్ అసోసియేషన్ వారి ఆహ్వానం మేరకు బుధవారం నాచారం కార్పొరేటర్ శాంతి సాయి జన్ శేఖర్ అధికారులతో కలిసి పర్యటించారు. ప్రధానంగా వీరారెడ్డి నగర్ కాలనీలో చిన్న వర్షం వచ్చిన రోడ్లపై నీళ్లు గంటల తరబడి నిలిచి ఉంటున్నాయి.ఈ సమస్యను తక్షణమే పరిష్కరించాలని కోరడం జరిగింది. ఇదివరకే ఈ సమస్య పరిష్కరించడానికి వర్షపు నీటి డ్రైనేజీ వేయడం జరిగిందని,అలాగే సిసి రోడ్డు కూడా వేయడం జరిగిందని వివరించారు. అయినప్పటికీ సమస్య పూర్తిగా పరిష్కారం కాకపోవడంతో కార్పొరేటర్ ఇంకొక వర్షపు నీటి డ్రైన్ లైను వేయిస్తానని హామీ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో బారాసా



గ్రేటర్ నాయకులు సాయి జన్ శేఖర్, మేకల ముత్యంరెడ్డి, శివకుమార్, గంగాధర్, కాలనీవాసులు, అసిస్టెంట్ ఇంజనీర్ లింగారావు, వర్క్ ఇన్స్పెక్టర్ విజయకుమార్ తదితరులు పాల్గొన్నారు.

# జెర్సీ -డి మార్ట్ రోడ్డును బాగు చేయండి




**-ఉప్పల్ సిపిఎం కార్యదర్శి గుంటోజు బ్రహ్మాచారి**

ఉప్పల్, జూన్ 12( వాస్తవ తెలంగాణ ):ఉప్పల్ దేవేందర్ నగర్ కాలనీ జెర్సీ నుండి డీమార్ట్ రోడ్ వరకు రోడ్లు గుంతల మయమై వర్షపు నీరు నిలుస్తున్న పట్టించుకునే నాథుడు లేదని ఉప్పల్ డివిజన్ సిపిఎం పార్టీ కార్యదర్శి గుంటోజు బ్రహ్మాచారి ఆరోపించారు. చిన్న వర్షానికి జలపాతం లాగా మారిన మున్సిపల్ అధికారులు పట్టించుకోవడంలేదని పేర్కొన్నారు. ఈ రోడ్డున వెళ్లి వాహనదారులు ప్రజలు ప్రతినిత్యం నరకయాతన పడుతున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఉప్పల్ నుండి రామంతపూర్, సబ్ రిజిస్టర్ కార్యాలయానికి వెళ్లే నాగోల్ ప్రధాన రాదని పేర్కొన్నారు. వర్షం వస్తే చాలు ఆ రోడ్డుపై నీరు నిలిచిపోయి ఇబ్బందికరంగా ఉంటుందని ఆవేదన వ్యక్తం చేశారు. రాత్రి సమయాల్లో ఆ రోడ్డున వచ్చే ప్రజలు ప్రమాదాల బారిన పడుతున్నారని పేర్కొన్నారు. అధికారులు ఇప్పటికైనా స్పందించి జెర్సీ నుండి డీమార్ట్ వరకు గల రోడ్డును బాగు చేయాలని కోరుతున్నారు

# చిల్కానగర్ ప్రభుత్వ పాఠశాల అభివృద్ధికి అన్ని చర్యలు చేపడతాం : ఉప్పల్ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి




చిలుకా నగర్, జూన్ 12 ( వాస్తవ తెలంగాణ ): తెలంగాణ ప్రభుత్వం ప్రతి యేడు నిర్వహించే బడి బాట కార్యక్రమంలో భాగంగా బుధవారం చిలుకా నగర్ ప్రభుత్వ పాఠశాలలో పిల్లలందరికీ నాణ్యమైన విద్యను అందించడం లక్ష్యంగా పాఠ్యపుస్తకాలను ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి, బి ఆర్ ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు బన్నాల ప్రవీణ్ ముదిరాజ్ తో కలిసి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ బడి బాట కార్యక్రమం భాగంగా ప్రతి ఒక్కరూ ప్రభుత్వ పాఠశాలలో చదివే విధంగా అందరూ కృషి చేయాలని, పాఠశాలలో మౌలిక సదుపా-యాల గురించి మరియు పాఠశాల అభివృద్ధికి అవసరమైన అన్ని చర్యలు తీసుకుంటామని తన దృష్టికి వచ్చిన సమస్యల పరిష్కారానికి తప్పక కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పాఠశాల



ప్రధానోపాధ్యాయులు ఆదినారాయణ, వారి సిబ్బంది, టిఆర్ఎస్ పార్టీ కుటుంబ సభ్యులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# ఊట్ల గంగమ్మ జాతరకు రావాలని నీలం మధుకు ఆహ్వానం

జిన్నారం,వాస్తవ తెలంగాణ న్యూస్: జిన్నారం మండలం ఊట్ల గ్రామంలో ఈనెల 16వ తేదీన మత్స్య శాఖ ఆధ్వర్యంలో నిర్వహించే గంగమ్మ జాతరకు ముఖ్యఅతిథిగా హాజరుకావాలని కాంగ్రెస్ మెదక్ పార్లమెంట్ ఇంచార్జ్ నీలం మధు ముదిరాజ్ మత్స్యశాఖ డైరెక్టర్ సుంకర బోయిన మహేష్ ఆధ్వర్యంలో ఆహ్వానం పలికారు. ఈ సందర్భంగా బుధవారం చిట్కుల్లోని ఆయన క్యాంపు కార్యాలయంలో గ్రామ మత్స్యశాఖ సంఘం నీలం మధు ముదిరాజును ఘనంగా సన్మానించారు.



# విద్యాశాఖ అధికారులు సీజ్ చేసిన పాఠశాలలో మరల అడ్మిషన్లు నిర్వహిస్తున్న మాస్టర్ మైండ్స్ పాఠశాలపై క్రిమినల్ కేసు నమోదు చేయాలి







-విద్యాశాఖ అధికారుల నిర్లక్ష్యంతోనే పుట్టగొడుగుల్లా పుట్టుకొస్తున్న పాఠశాలలు

-ఏ ఐ వై ఎఫ్ మేడ్చల్ జిల్లా సమితి డిమాండ్

ఉప్పల్, జూన్ 12( వాస్తవ తెలంగాణ ): విద్యాశాఖ అధికారులు సీజ్ చేసిన పాఠశాలలో తిరిగి అడ్మిషన్లు నిర్వహిస్తున్న మాస్టర్ మైండ్స్ పాఠశాలపై క్రిమినల్ కేసు నమోదు చేయాలని అఖిల భారత య-ువజన సమాఖ్య (ఏ ఐ వై ఎఫ్) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కల్లూరు ధర్మేంద్ర, ఏ ఐ వై ఎఫ్ మేడ్చల్ జిల్లా కార్యదర్శి టి. సత్య ప్రసాద్ డిమాండ్ చేశారు. మంగళవారం ఉప్పల్ హనుమసాయి నగర్ లో అనధికారికంగా ఏర్పాటు చేసిన ది మాస్టర్ మైండ్స్ పాఠశాలను ఉప్పల్ మండల విద్యాశాఖ అధికారులు క్లస్టర్ రిసోర్స్ పర్సన్(సీఆర్ పీ) స్వప్న సీజ్ చేసిన సంగతి విధితమే, కానీ సీజ్ చేసిన ప్రిన్సిపాల్ గదిని అక్రమంగా సదరు పాఠశాల యాజమాన్యం సీజ్ ను తొలగించి, అక్రమంగా అడ్మిషన్లు నిర్వహించడం చట్ట విరుద్ధమని వారు అన్నారు. తక్షణమే విద్యాశాకాధికారులు మాస్టర్ మైండ్స్ పా-ఠశాలపై చీటింగ్ కేసు నమోదు చేయాలని వారు డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఏ ఐ వై ఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కల్లూరు ధర్మేంద్ర మాట్లాడుతూ ప్రైవేట్, కార్పొరేట్ విద్యాసంస్థలు విద్యాశాఖ నిబంధనలకు పాతర వేస్తున్నారని, చట్టాన్ని, నిబంధనలను తమ చేతుల్లోకి తీసుకుని వికృత వ్యాపార పోకడలను అనుసరిస్తున్నారని వారు ధ్వజమెత్తారు. విద్యాశాఖ నిబంధనలనే పాటించని సదరు మాస్టర్ మైండ్స్ యాజమాన్యం, విద్యార్థుల భవిష్యత్ ను ఏరకంగా తీర్చిదిద్దుతుందో చెప్పాలని డిమాండ్ చేశారు. విద్యాశాఖ అధికారుల మొద్దు నిద్ర కారణంగానే పుట్టగొడుగుల్లా పుట్టుకొస్తున్నాయని వారు ధ్వజమెత్తారు. కాసుల కక్కుర్తి తో విద్యార్థుల భవిష్యత్తు ను అంధకారంలోకి నెట్టి వేయకుండా తక్షణమే జిల్లా విద్యాశాఖ అధికారులు మాస్టర్ మైండ్స్ పాఠశాలపై కేసు నమోదు చేయాలని లేని పక్షంలో జిల్లా విద్యాశాఖ కార్యాలయాన్ని ముట్టడిస్తామని వారు హెచ్చరించారు.

# యూత్ కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా జయా రెడ్డి

సంగారెడ్డి వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి :ఇండియన్ యూత్ కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా మాజీ ఎమ్మెల్యే జగ్గారెడ్డి కుమార్తె అయినటువంటి జయ రెడ్డి ని నియమిస్తూ రాస అధ్యక్షులు శ్రీనివాస్ బుధవారం ఉత్తర్వులు జారీ జయ రెడ్డి మాట్లాడుతూ తరుణ్ ప్రధాన కార్యదర్శిగా నియమించినందుకు కృతజ్ఞతలు తెలిపారు. రాష్ట్ర యూత్ కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా పదవిని పార్టీ బలోపేతానికి తన వంతు పూర్తి స్థాయిలో కృషి చేస్తానని ఆమె తెలిపారు. రాష్ట్రంలో మళ్లీ కాంగ్రెస్ ప్రభుత్వాన్ని తీసుకురావడానికి యువతను ముందుకు నడిపించే మార్గంలో వెళ్లి కాంగ్రెస్ ప్రభుత్వానికి దీటుగా యువత ఆదర్శమని ఆమె తెలిపారు. వచ్చే ఐదు సంవత్సరాలు నాటికైనా మరి కాంగ్రెస్ ప్రభుత్వం ఉంటుందని ఆమె తెలిపారు యువత క్రియసీలక పాత్ర పోషించడంలో ముందు ఉంచలో ఉంటుందని ఆమె తెలిపారు.



# ప్రధాన ఉపాధ్యాయుల కాలిల వివరాలు విడుదల: డిఇఓ



సంగారెడ్డి వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి :సంగారెడ్డి మల్టీ జోన్-2 పరిధిలోని గెజిటెడ్ ప్రధానోపాధ్యాయుల ఖాళీల వివరాలను విద్యాశాఖ విడుదల చేసిందని డిఓ వెంకటేశ్వర్లు బుధవారం ప్రకటనలో తెలిపారు. స్కూల్ అసిస్టెంట్ నుంచి గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులుగా పదోన్నతి పొందే ఉపాధ్యాయులను ఈ ఖాళీలలో భర్తీ చేస్తామని తెలిపారు. ప్రధానోపాధ్యాయులు ఖాళీల వివరాలను % షష.స్త్రవశీయిఖఅస్త్రుతీవససఎ.ఎశీఎ% వెబ్సైటులో పొందుపరిచినట్లు పేర్కొన్నారు. అనుసరించిన వారు ఈ డబుల్ సెట్ లో తెలిసి వెబ్సైట్లో చూసుకోవాలని తెలిపారు.

# విద్యారంగానికి అధిక ప్రాధాన్యత మంత్రి దామోదర్ రాజనర్సింహ

సంగారెడ్డి వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి : సంగారెడ్డి జిల్లా రైకోడ్ గ్రామంలో బడిబాట కార్యక్రమాన్ని బుధవారం ప్రారంభించారు. విద్యారంగానికి కాంగ్రెస్ ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తుందని రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ అన్నారు. రాయికోడు గ్రామంలో బడిబాట కార్యక్రమాన్ని బుధవారం ప్రారంభించి అమ్మ ఆదర్శ పాఠశాలల పేరుతో పాఠశాలలలో మౌలిక వసతులు కల్పిస-్తున్నట్లు తెలిపారు. ప్రభుత్వ పాఠశాలల్లో పుస్తకాలు విద్యార్థులకు అలాగే బట్టలు స్కూల్ డ్రెస్సు మరియు పొద్దున టిఫిన్ మధ్యాహ్నం అన్నం తో పాటు మౌలిక వసతులు కల్పిస్తున్నట్లు తెలిపారు. ఇలాంటి మాత్ర బడిబాట కార్యక్రమాన్ని అమ్మ ఆదర్శ పాఠశాలల పేరుతో కాంగ్రెస్ ప్రభుత్వం చేయడం ఘనంగా ఉందని పేర్కొన్నారు. కార్పొరేట్ విద్యాసంస్థలకు అనుగుణంగా గవర్నమెంట్ పాఠశాలలు కూడా దీటుగా పనిచేస్తున్నాయని ఆయన వివరించారు. ఈ



కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి, డీఈఓ వెంకటేశ్వర్లు ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# తిరిగి ఉపాధ్యాయుడైన విశ్రాంత మండల విద్యాధికారి : డి.అంజయ్య



సదాశివపేట వాస్తవ తెలంగాణ న్యూస్ : సంగారెడ్డి జిల్లా. సదాశివపేట మండలంలో గత మే 31 సదాశివపేట పుల్కల్ చౌటకూర్ మండలాల్లో పనిచేసిన డి అంజయ్య రిటైర్డ్ అయ్యారు. ఈరోజు విద్యా సంవత్సరం మొదటి రోజు పాఠశాలలు ప్రారంభమయ్యాయి.విశ్రాంత మండల విద్యాధికారి డి.అంజయ్య ఈరోజు సదాశివపేటలోని ప్రభుత్వ రవీంద్ర మోడల్ ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు గణితము, తెలుగు, నైతిక విలువలు బోధించారు. సమయం దొరికినప్పుడల్లా విద్యార్థులకు చదువు చెప్తానని డి.అంజయ్యతెలిపారు ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు బోధించడం తనకు చాలా ఆనందము, సంతోషం కలుగుతుందని ఆయన తెలిపారు. యువకులకు రక్తదానం చేయడం కోసం బాల కార్మికుల బడిపేట బాలబాలికలను బడిలో చేర్పించడం తన శక్తి మేరకు పనిచేస్తానని తెలిపారు.నైతిక విద్యా విలువలు సంగారెడ్డి బ్రహ్మకుమారిస్ సిస్టర్ బికె అన్నపూర్ణ విద్యార్థులకు నైతిక విలువలు విద్యా విలువలు విద్యా విలువలు బోధించారు ఆహారాన్ని ఇతరులకు పంచడం, నీటిని ఆదా చేయడం, విద్యుత్తును ఆదా చేయడం విద్యార్థులకు నేర్పించారు. ఈ కార్యక్రమంలో ఈ పాఠశాల ప్రధానోపాధ్యాయులు కీర్తన ఉపాధ్యాయులు, లక్ష్మణ్ పాల్గొన్నారు.

# విద్యార్థులు బాగా చదివి ఉన్నతమైన శిఖరాలు అధిరోహించాలి : ఎంఈఓ.శంకర్





సదాశివపేట వాస్తు తెలంగాణ న్యూస్ :సంగారెడ్డి జిల్లా: సదాశివపేట మండల పరిధిలోని ఆత్మకూర్ గ్రామంలో గల జెడ్పిహెచ్ఎస్ ఆత్మకూర్ మరియు ప్రాథమిక పాఠశాలను మండల విద్యాధికారి .శంకర్ హాజరై విద్యార్థులకు ఉచిత యూనిఫాం, నోట్ బుక్స్ మరియు ఉచిత పాఠ్యపుస్తకాలను పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో వారు మాట్లాడుతూ విద్యార్థులందరూ కూడా బాగా చదివి మీ యొక్క భవిష్యత్తుకు బంగారు బాటలు వేసుకోవాలని అదేవిధంగా ప్రభుత్వం ఎన్నో వేల రూపాయలను ఖర్చుపెట్టి ప్రభుత్వ పాఠశాలను బలోపేతం చేయడానికి కృషి చేస్తుందని కాబట్టి మీరంతా బాగా చదివి ఉన్నతమైన శిఖరాలు అధిరోహించాలని అన్నారు. వేసవి సెలవుల తర్వాత పాఠశాలలన్నీ తెరుచుకోవడంతో బడులంతా కూడా విద్యార్థులతో కళకళలాడాయి. ఈ కార్యక్రమంలో ఆత్మకూరు గ్రామ మాజీ సర్పంచ్ గంగన్న, ఎంపీటీసీ సత్యనారాయణ ,అమ్మ ఆదర్శ కమిటీ చైర్మన్ అమృతమ్మ మరియు ఉపాధ్యాయులు, సిఆర్పిలు, విద్యార్థులు పాల్గొన్నారు

# విద్యార్థులకు పుస్తకాలు, యూనిఫాం పంపిణీ చేసిన ఎమ్మెల్యే జిఎం ఆర్





పటాన్చెరు,వాస్తవ తెలంగాణ న్యూస్: సంగారెడ్డి జిల్లా పటాన్చెరు నియోజకవర్గం పటాన్చెరు డివిజన్ పరిధిలోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల, జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన బడిబాట కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న పటాన్చెరు శాసనసభ్యులు శ్రీ గూడెం మహిపాల్ రెడ్డి గారు. అనంతరం విద్యార్థినీ విద్యార్థులకు ఏకరూప దుస్తులు (యూనిఫామ్), పాఠ్యపుస్తకాలు నోట్ బుక్స్ పంపిణీ చేశారు. ప్రభుత్వ విద్యా రంగంలో విప్లవాత్మక మార్పులకు శ్రీకారం చుట్టిన ఘనత మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ కి దక్కిందని తెలిపారు. నిరుపేదలకు కార్పొరేట్ విద్యను అందించడమే లక్ష్యంగా ప్రభుత్వ విద్యాసంస్థల్లో విద్యాబోధన కొనసాగుతోందని తెలిపారు. ఇందుకు అనుగుణంగా విద్యాసంస్థల్లో ప్రవేశాల సంఖ్యను పెంచాలని విద్యాశాఖ అధికారులకు, ఉపాధ్యాయులకు సూచించారు.హాజరైన మండల విద్యాశాఖ అధికారి రాథోడ్, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ విజయకుమార్, బిఆర్ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షులు అఫ్జల్, తదితరులు పాల్గొన్నారు.



# అమీన్ పూర్ లో బడిబాటను ప్రారంభించిన మున్సిపల్ చైర్మన్



అమీన్ పూర్,వాస్తవ తెలంగాణ న్యూస్: అమీన్ పూర్ మున్సిపల్ పరిధిలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో బుధవారం ఏర్పాటు చేసిన బడిబాట కార్యక్రమంలో స్థానిక ప్రజా ప్రతినిధులతో మున్సిపల్ చైర్మన్ తుమ్మల పాండురంగారెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా విద్యార్థిని విద్యార్థులకు యూనిఫామ్, పాఠ్యపుస్తకాలు పంపిణీ చేశారు. ఆయన మాట్లాడుతూ. ప్రభుత్వ పాఠశాలల్లో దానిమీదతో పాటు ఉచితంగా యూనిఫామ్ పాఠ్యపుస్తకాలు భోజనం అందించడం జరుగుతుందని తెలిపారు.

# కాజిపల్లిలో అక్రమ నిర్మాణాలు కూల్చివేత

జిన్నారం,వాస్తవ తెలంగాణ న్యూస్: సంగారెడ్డి జిల్లా జిన్నారం మండలం కాజిపల్లి 181 సర్వే నంబర్లు అక్రమంగా చేపట్టిన నిర్మాణాలను జిన్నారం తాసిల్దార్ ఆదేశాల మేరకు ఆర్ఎ జయప్రకాష్ నారాయణ ఆధ్వర్యంలో బుధవారం సిబ్బంది కూల్చివేతలు చేశారు. ఈ సందర్భంగా ఆర్ఎ మాట్లాడుతూ. ఎలాంటి అనుమతులు లేకుండా ప్రభుత్వ స్థలాల్లో అక్రమ నిర్మాణాలు చేపడితే క్రిమినల్ చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.



# శ్రీ జ్యోతి వాసు విద్యాపీఠం ఆధ్వర్యంలో అన్నదానం



సంగారెడ్డి వాస్తో తెలంగాణ న్యూస్ ప్రతినిధి :శ్రీశ్రీ జ్యోతిర్వాసు విద్యాపీఠం నిర్వాహణలో సంగారెడ్డి జిల్లా కేంద్ర ప్రభుత్వ ఆసుపత్రిలో బుధవారం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. విద్యాపీఠం సభ్యులు మీనా-రాము దంపతుల ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం జరిగింది రోగులకు వారి బంధువులు సుమారుగా 500 మందికి అన్నదానం చేసినట్లు నిర్వాహకులు తెలిపారు. కేంద్ర ప్రభుత్వ ఆసుపత్రులలో అన్నదానం చేయడం మంచిదని రాము దంపతులు తెలిపారు. పల్లె ప్రాంతాల నుంచి వచ్చినటువంటి నిరుపేదలు జిల్లా కేంద్ర ఆసుపత్రిలో వసతులు లేక డబ్బుల్లేక ఉంటారు కాబట్టి వారికి అన్నదానం చేస్తే మనకు దేవుడు మేలు చేస్తాడని దంపతులు తెలిపారు.

# విద్యార్థులకు పుస్తకాలు పంపిణీ చేసిన జడ్జి

సంగారెడ్డి వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి : సంగారెడ్డి జిల్లా మండల కేంద్రమైన చోటకు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి జెడ్జి రమేష్ విద్యార్థులకు బుధవారం పుస్తకాలను పంపిణీ చేశారు. ఆయన మాట్లాడుతూ విద్యార్థులు బాగా చదివి ఉన్నత స్థాయికి చేరాలని తెలిపారు. ప్రభుత్వ పాఠశాలలో నాణ్యమైన విద్య అందుతుందని తెలిపారు అలాగే పాఠశాల విద్యార్థులకు మధ్యాహ్నం భోజనం కూడా పెడుతున్నారు అలాగే పుస్తకాలు బుక్స్ అందిస్తున్నారు స్కూల్ డ్రెస్ ను కూడా ఉచితంగానే ఇస్తున్నారని ఆయన తెలిపారు. ఇలాంటి అప్పుడు ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులు నాణ్యమైన విద్యను సక్రమంగా నేర్చుకుని పాఠశాల టాపర్లుగా నిలవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



# అత్యున్నతమైన జీవితానికి తొలి మెట్టు విద్యార్థి దశ





**చైర్మెన్ చంద్రారెడ్డి చేతులమీదుగా పుస్తకాల పంపిణీ..**

కీసర మండల వాస్తవ తెలంగాణ న్యూస్:మేడ్చల్ జిల్లా నాగారం మున్సిపాలిటీ. నాగారం ప్రభుత్వా జడ్పీహెచ్ఎస్ హైస్కూల్లో పదవతరగతి విద్యార్థులకు నాగారం మున్సిపాలిటీ చైర్మెన్ చంద్రారెడ్డి చేతులమీదుగా బుక్స్ ఇవ్వడం జరిగింది.మరియు ప్రైమరీ పాఠశాల విద్యార్థులకు కూడా అందించారు.నాగారం మున్సిపల్ చైర్మెన్ చంద్రారెడ్డి మాట్లాడుతు విద్యార్థులు చదువలో మంచి ప్రతిభ కనబరిచి జీవితం లో అతున్యత స్థాయికి ఎదగాలి అని అన్నారు.ఈ కార్యక్రమం లో వైస్ చైర్మన్ మల్లేష్ యాదవ్,ప్రధానోపాధ్యాయులు ప్రమీల టీచర్స్ , ఉపాధ్యాయులు,పాల్గొన్నారు.

# ఎన్నికల హామీల్లో భాగంగా రైతులకు పెట్టుబడి సాయం రైతు భరోసా పథకం కింద



సదాశివపేట వాస్తవ తెలంగాణ న్యూస్ :సంగారెడ్డి జిల్లా సదాశివపేట మండలం ₹15000 వెంటనే విడుదల చేయాలని విద్యార్థుల రాజకీయ పార్టీ సంగారెడ్డి జిల్లా నాయకులు శరత్ కుమార్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు...ఒకపక్క వర్షాలు ప్రారంభమయ్యాయి...రైతులు పంట చేల్లో దుక్కి దున్నటానికి,విత్తనాలు విత్తటానికి డబ్బులు లేక రైతులు అప్పులపాలు ఔతున్నారు అన్నారు...అలాగే రైతులకు నాణ్యమైన విత్తనాలను,ఎరువులను అందుబాటులో ఉంచాలి అన్నారు...వెంటనే రైతు భరోసా నిధులు విడుదల చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు

# భూసేకరణ చట్టం ప్రకారం పరిహారం అందించాలి.

**-పరిహారం చెప్పకుండానే రైతులతో సమావేశాలా.**

**- సీపీఎం నర్సాపూర్ డివిజన్ కార్యదర్శి కడారి నాగరాజు.**

నర్సాపూర్, వాస్తవ తెలంగాణ //రీజినల్ రింగ్ రోడ్ (ఆర్ఆర్ఆర్) లో భూములు కోల్పోతున్న భూ నిర్వాసితులకు ఎంత పరిహారం ఇస్తున్నారో చెప్పకుండా రైతులతో సమావేశాలు పెట్టడంలో అర్థం ఏంటని సిపిఎం పార్టీ నర్సాపూర్ డివిజన్ కార్యదర్శి కడారి నాగరాజు అన్నారు. బుధవారం నర్సాపూర్ పట్టణంలోనీ రైతు వేదికలో ప్రభుత్వ అధికారులు ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన వివిధ డిమాండ్స్ తో కూడిన వినతిపత్రం భూ నిర్వసితులతో కలిసి అందచేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో ప్రతిపక్షంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ నేడు అధికారంలోకి వచ్చిందని, మల్లన్న సాగర్ పోరాటంలో ఇదే కాంగ్రెస్ పార్టీ నాయకులు 2013 భూసేకరణ చట్టం అమలు చేయాలని ఉద్యమాలు చేసిన సంగతి గుర్తుచేశారు. నేడు అధికారంలో వచ్చిన తర్వాత ఆర్ ఆర్ ఆర్ భూ నిర్వాసితులు, భూములతో పాటు చిన్న చిన్న చిరుద్యోగులు ప్లాట్లు తీసుకున్నారని వారి పరిస్థితి ప్రశ్నార్థకంగా మారిందనివారన్నారు. రైతుల ఒప్పందంతో భూసేకరణ చట్టం ప్రకారం భూమికి భూమి, ప్లాటు కి



ప్లాటు ఇవ్వాలని, నిర్వాసితుల కుటుంబానికి ఉద్యోగం కల్పించాలని కోరారు. లేనిపక్షంలో గ్రామాలలో భూమి కోల్పోతున్న నిర్వాసితులతో సమావేశం ఏర్పాటు చేసి పోరాటాలు నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో నాగభూషణం, దుర్గేశ్, అంజయ్య, విఠల్, శివ రెడ్డి, సంఘామేశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

# కట్రియాల్ గ్రామంలో ఎంతో ఘనంగా నిర్వహించిన మడలేశ్వరునికి బోనాలు కళ్యాణ మహోత్సవం.

వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి నవీన్ : మెదక్ జిల్లా





రామయంపేట మండలం కాట్రియల్ గ్రామంలో రజక సంఘం ఆధ్వర్యంలో నూతనంగా నిర్మించిన మడలేశ్వర స్వామీ దేవాలయంలో గత మూడు రోజులుగా కన్నుల పండుగల నిర్వహించిన కార్యక్రమాలు హెూమా కార్యాలు, నల్ల పోచమ్మ కి బోనాల ఊరేగింపు , మూడవరోజు బుధవారం మడాలేశ్వర కళ్యాణ మహోత్సవం రజక సంఘం ఆధ్వర్యంలో ఎంతో ఘనంగా నిర్వహించడం జరిగింది , 12 వ తేదీన పూర్ణాహుతి , మడలేశ్వర స్వామీ కళ్యాణ మహోత్సవం వేద పండితులచే కన్నుల పండుగల ఎంతో ఘనంగా నిర్వహించారు, అనంతరం దేవాలయం వద్ద అన్నదానం, కార్యక్రమం నిర్వహించరు, సాయంత్రం డిజె , మరియు డప్పు చప్పులతో సంతోషాలతో చిందులు వేస్తూ మడలేశ్వర స్వామికి పెద్ద ఎత్తున నైవేద్యాలతో కూడిన బోనాలను సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు తమ ఇంట ఇప్పుడు సిరుల పంటగా ఎదగాలని ఆ దేవుడిని కోరుకున్నట్లు ఆడపడుచులు, భక్తులు సంఘం సభ్యులు తెలిపారు , ఈ కార్యక్రమంలో రజక సంఘం సభ్యులు వారి బంధుమిత్రులు పెద్ద ఎత్తున బోనాల ఊరేగింపు, కళ్యాణ మహోత్సవంలో పాల్గొన్నారు.

# చంద్రబాబు ప్రమాణ స్వీకారం సందర్భంగా గూడూరు రెండవ పట్టణం మాళవ్య నగర్ నందు టిడిపి సంబరాలు.

గూడూరు, వాస్తవ తెలంగాణ :నేడు తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబునాయుడు గారు 4వ సారి ముఖ్యమంత్రిగా ప్రమాణస్వీకారం చేయు సందర్భంగా 4వ క్లస్టర్ ఇంచార్జ్ బిల్లు చెంచురామయ్య సూచనల మేరకు .... గూడూరు రెండవ పట్టణం వినాయకుడి సెంటర్ నందు 12వ బూత్ కన్వీనర్ ఇళత్తూరు పురుషోత్తం మరియు కోకొల్లు ముని చంద్రల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మాజీ మున్సిపల్ కౌన్సిలర్ తాతపూడి ఇశ్రాయేల్ కుమార్ అధ్యక్షతన తెలుగుదేశం పార్టీ నాయకులు, అభిమానులు కేక్ కట్ చేసి బాణాసంచా పేల్చి సంబరాలు జరుపుకోవడం జరిగింది. ఈ సందర్భంగా ఇశ్రాయేల్ కుమార్ మాట్లాడుతూ, గత ఐదు సంవత్సరాల విధ్వంసకర పాలన పోయి అభివృద్ధి పథంలో ఆంధ్ర రాష్ట్రం ముందుకు తీసుకెళ్లేందుకుచంద్రన్న ప్రభుత్వం నేటి నుండి అభివృద్ధి , సంక్షేమం సమంగా తీసుకెళుతూ, ఆంధ్ర రాష్ట్రాన్ని నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో అగ్రగామిగా నిలవబోతోందని ఈ సందర్భంగా ముఖ్యమంత్రి గా ప్రమాణ స్వీకారం చేయుచున్న శ్రీ నారా చంద్రబాబు నాయుడుకి, మంత్రులుగా ప్రమాణస్వీకారం చేయుచున్న పవన్ కళ్యాణ్ కి, మరియు నారా లోకేష్ బాబు కి ఇతర మంత్రులకు శుభాకాంక్షలు తెలియజేస్తున్నామన్నారు. ఈ యొక్క విజయం నారా చంద్రబాబు నాయుడు పట్టుదలకు, నారా లోకేష్ బాబు గారి పాదయాత్ర ముఖ్య కారణాలని, గూడూరులో తెలుగుదేశం పార్టీ కున్న ఆదరణ, పాశిం సునీల్ కుమార్ వ్యక్తిగత రెక్కల కష్టంతో మరియు నాయకుల కార్యకర్తలు కృషితో విజయం సాధించిందన్నారు. ఎమ్మెల్యేగా



రెండవసారి గెలిచిన పాశిం సునీల్ కుమార్కి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేస్తున్నాను అన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ప్రతి ఒక్కరికి మా 4వ క్లస్టర్ తరుపున హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేస్తున్నామని, ఎన్నికల సమయంలో మాకు అండగా నిలిచిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలియజేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్స్ తాతపూడి ఇశ్రాయేల్ కుమార్, నరసరాజు దివిపాళెం మాజీ సర్పంచ్ నరసరాజు, సుధాకర్ రాజు, ఇళ్లత్తూరు పురుషోత్తం , కోకొల్లు ముని చంద్ర, ఆవుల వెంకటేశ్వర్లు, వినయ్ కుమార్ , వేమసాని మురళి నాయుడు, చంద్రయ్య, జనార్ధన్, ఖాజా,చంద్ర, వేణు,పల్లి కోటేశ్వరరా,వు వేల్పుల రమేష్ కుమార్, నూనె వాసు, అన్నంగి సుధాకర్, బుజ్జా వెంకటసుబ్బయ్య, మహిళా కార్యకర్తలు శుభరత్నమ్మ, జి. సుధ , జ్యోతి, పి. సుద, సుశీల, జ్యోత్స్న,అనిత తదితరులు పాల్గొన్నారు.

# సంగారెడ్డి జిల్లా కేంద్రంలో మాస్టర్ మైండ్ పాఠశాలను ప్రారంభించిన మంత్రి



సంగారెడ్డి వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి : జిల్లా కేంద్రమైన సంగారెడ్డి పట్టణంలో గల మాస్టర్ మైండ్ టెక్నో పాఠశాలను తెలంగాణ రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ సైన్స్ అండ్ టెక్నాలజీ మంత్రి దామోదర్ రాజనర్సింహ బుధవారం ఉదయం లాంచనంగా ప్రారంభోత్సవం చేశారు. ప్రారంభోత్సవానికి ముఖ్య అతిథులుగా మాస్టర్ మైండ్ టెక్నో పాఠశాల వ్యవస్థాపకులు పాల్గొన్నారు. జిల్లా కేంద్రమైన సంగారెడ్డిలో పాఠశాలలను పెట్టడం కాకుండా సరైన విద్యా బోధన విద్యార్థులకు అందించడమే అసలైన పాఠశాలలని మంత్రి తెలిపారు. విద్యార్థులకు అన్ని వసతులు ఉండేలా చూడాలని పాఠశాల యజమాన్యానికి సూచించారు.

# ఖేడ్ ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు యూనిఫామ్స్ పంపిణీ చేసిన ఖేడ్ ఎమ్మెల్యే డాక్టర్ పి సంజీవ్ రెడ్డి





సంగారెడ్డి జిల్లా చీఫ్ బ్యూరో జూన్ 12 వాస్తవ తెలంగాణ న్యూస్ రిపోర్టర్

సంగారెడ్డి జిల్లా నారాయణఖేడ్ నియోజకవర్గంలో నారాయణఖేడ్ పట్టణం లోని ప్రభుత్వ పాఠశాలలో బుధవారం నారాయణఖేడ్ నియోజకవర్గం శాసనసభ్యులు డాక్టర్ పి సంజీవ్ రెడ్డి చేతుల మీదుగా విద్యార్థులకు యూనిఫామ్ లు అందచేశారు. అనంతరం శాసన సభ్యులు మాట్లాడుతూ పిల్లలందరూ బాగా చదుకోవలని,క్రమశిక్షణ తో మెలగాలని అన్నారు.ఉపాధ్యాలు కూడా పిల్లల పై ప్రత్యేక దృష్టి సరించాలని క్లాసులు , మధ్యన భోజనం మెనూ ప్రకారం అందేలా చూడాలని అన్నారు.ఈకార్యక్రమంలో విద్యాశాఖాధికారి విశ్వనాథ్, ప్రధానోపాధ్యాలు మన్మధ కిశోర్,మున్సిపల్ చైర్మన్ ఆనంద్ స్వరూప్ షేట్కార్, వైస్ చైర్మన్ శంకర్ సెట్ , రమేష్ చౌహాన్ ,మాజీ ఎంపీటీసీ పండరీ రెడ్డి


# చంద్రబాబు ప్రమాణ స్వీకారం సందర్భంగా గూడూరు రెండవ పట్టణం మాళవ్య నగర్ నందు టిడిపి సంబరాలు.

గూడూరు, వాస్తవ తెలంగాణ :నేడు తెలుగుదేశం పార్టీ జాతీయ





అధ్యక్షుడు నారా చంద్రబాబునాయుడు గారు 4వ సారి ముఖ్యమంత్రిగా ప్రమాణస్వీకారం చేయు సందర్భంగా 4వ క్లస్టర్ ఇంచార్జ్ బిల్లు చెంచురామయ్య సూచనల మేరకు .... గూడూరు రెండవ పట్టణం వినాయకుడి సెంటర్ నందు 12వ బూత్ కన్వీనర్ ఇళత్తూరు పురుషోత్తం మరియు కోకొల్లు ముని చంద్రల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మాజీ మున్సిపల్ కౌన్సిలర్ తాతపూడి ఇశ్రాయేల్ కుమార్ అధ్యక్షతన తెలుగుదేశం పార్టీ నాయకులు, అభిమానులు కేక్ కట్ చేసి బాణాసంచా పేల్చి సంబరాలు జరుపుకోవడం జరిగింది. ఈ సందర్భంగా ఇశ్రాయేల్ కుమార్ మాట్లాడుతూ, గత ఐదు సంవత్సరాల విధ్వంసకర పాలన పోయి అభివృద్ధి పథంలో ఆంధ్ర రాష్ట్రం ముందుకు తీసుకెళ్లేందుకుచంద్రన్న ప్రభుత్వం నేటి నుండి అభివృద్ధి , సంక్షేమం సమంగా తీసుకెళుతూ, ఆంధ్ర రాష్ట్రాన్ని నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో అగ్రగామిగా నిలవబోతోందని ఈ సందర్భంగా ముఖ్యమంత్రి గా ప్రమాణ స్వీకారం చేయుచున్న శ్రీ నారా చంద్రబాబు నాయుడుకి, మంత్రులుగా ప్రమాణస్వీకారం చేయుచున్న పవన్ కళ్యాణ్ కి, మరియు నారా లోకేష్ బాబు కి ఇతర మంత్రులకు శుభాకాంక్షలు తెలియజేస్తున్నామన్నారు. ఈ యొక్క విజయం నారా చంద్రబాబు నాయుడు పట్టుదలకు, నారా లోకేష్ బాబు గారి పాదయాత్ర ముఖ్య కారణాలని, గూడూరులో తెలుగుదేశం పార్టీ కున్న ఆదరణ, పాశిం సునీల్ కుమార్ వ్యక్తిగత రెక్కల కష్టంతో మరియు నాయకుల కార్యకర్తలు కృషితో విజయం సాధించిందన్నారు. ఎమ్మెల్యేగా రెండవసారి గెలిచిన పాశిం సునీల్ కుమార్కి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేస్తున్నాను అన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ప్రతి ఒక్కరికి మా 4వ క్లస్టర్ తరుపున హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేస్తున్నామని, ఎన్నికల సమయంలో మాకు అండగా నిలిచిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలియజేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్స్ తాతపూడి ఇశ్రాయేల్ కుమార్, నరసరాజు దివిపాళెం మాజీ సర్పంచ్ నరసరాజు, సుధాకర్ రాజు, ఇళ్లత్తూరు పురుషోత్తం , కోకొల్లు ముని చంద్ర, ఆవుల వెంకటేశ్వర్లు, వినయ్ కుమార్ , వేమసాని మురళి నాయుడు, చంద్రయ్య, జనార్ధన్, ఖాజా,చంద్ర, వేణు,పల్లి కోటేశ్వరరా,వు వేల్పుల రమేష్ కుమార్, నూనె వాసు, అన్నంగి సుధాకర్, బుజ్జా వెంకటసుబ్బయ్య, మహిళా కార్యకర్తలు శుభరత్నమ్మ, జి. సుధ , జ్యోతి, పి. సుద, సుశీల, జ్యోత్స్న,అనిత తదితరులు పాల్గొన్నారు.


Editor, printer, published Owned by CHINTHALA RAMAKRISHNA Gummadidala ,(M&V) SANGAREDDY DIST TELANGANA State 502313 ph: 8499902850/ RNI NO:TEL TEL02028